జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 30 | జూన్ | 2026 ◆ పేజీలు : 6

## SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ఎమ్మెల్యే మట్టా

- కల్లూరు రైతు వేదికలో బీఎల్ఏ లకు అవగాహన కార్యక్రమం



**కల్లూరు, జూన్ 29 : ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణంలోని రైతు వేదికలో సోమవారం కల్లూరు మండలం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SRI) కార్యక్రమంపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మిగతా 2 లో...



# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా..

- రైతు భరోసా పంపిణీ అనంతరం ఘనంగా రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తాం
- రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**చింతకాని జూన్ 29ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 30న చింతకాని మండలం జగన్నాధపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడాతూ, వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో

మిగతా 2 లో...

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఎం. శ్రీను తనకు గతంలో దివ్యాంగుల పెన్షన్ వచ్చేదని, సదరం సర్టిఫికెట్ చేసినప్పటికీ ఆగిపోయిందని తనకు పెన్షన్ మళ్ళీ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే. నాజియా తన కూతురికి తలసేమియా వ్యాధి ఉందని సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ

మిగతా 2 లో...

## ఓటర్ జాబితా సర్వే ఆకస్మిక తనిఖీ

- ప్రతి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే చేయాలి
- ఓటర్ జాబితా సర్వే తనిఖీలో ఖమ్మం ఆర్టీవో ఎన్ శ్రీనివాస్



**బోనకల్, జూన్ 29 (ప్రజాజ్యోతి):** ఓటర్ జాబితా ప్రత్యేక సర్వేను మధిర అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్న్ అధికారి, రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ సోమవారం మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో జరుగుతున్న

మిగతా 2 లో...

- కల్లూరులో డిసిసిబి నూతన భవనం ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే
- డివిజన్ పరిధిలో అవసరమైన మౌళిక వసతులు, కార్యాలయాలు ఏర్పాటు చేస్తాం.
- రైతులకు బ్యాంకులు అభివృద్ధికి తోడ్పడుతాయి.

## రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సాకార, జౌళి, శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కల్లూరు, జూన్ 29 : ప్రజా జ్యోతి** కల్లూరు మండల కేంద్రంలోని డి సి సి బి నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రైతుల అభ్యున్నత కొరకు సహకార రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సాకార, జౌళి, శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ బ్యాంకుల ప్రగతికి పునాది, రైతు బలపడితేనే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, అలాగే కల్లూరు కి కావలసిన మౌలిక వసతులు పరిపాలన విభాగ కార్యాలయాలు

మిగతా 2 లో...

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ పంచాయతీ ప్రజలు,విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆక్రమణలను తొలగించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చాగంటి శ్రీదేవి తనకు సర్వే నెంబర్ 591/1/2 లో రెండు ఎకరాల భూమి ఉందని, దానిని అక్రమంగా సాగు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడం జరుగుతుందని, ధరణిలో సర్వే నెంబర్ మిస్ మ్యాచ్ అయిందని,సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ కూసుమంచికి రాస్తూ చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...



(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాటర్ నమోదు, వాటర్ జాబితా సవరణ ప్రక్రియలో బీ ఎల్ ఏ లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మ్యాపింగ్ ఫారాలు, ఓటరు వివరాల నమోదు, సవరణల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా అర్హత లేని పేర్ల తొలగించే ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ తరపున బీఎల్ఏలు పాటించాల్సిన విధి విధానాలు బాధ్యతలు ఓటరు అవగాహన కల్పించే అంశాలపై ఎమ్మెల్యే సమగ్రంగా వివరించారు. SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహన్ బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్, కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవ్, దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్రు అర్జునరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కీసర మధుసూదన్ రెడ్డి, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, బంక బాబు, లింగ బోయిన పుల్లారావు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సర్వే ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి...)

ఓటర్ జాబితా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం 106, 107, 108 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ...ప్రతి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే నిర్వహించాలని, ప్రతి ఓటరుకు రెండు ఫారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ వివరాలలో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్ఓ లకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అందజేసిన ఫారాలను తిరిగి తీసుకునేటప్పుడు వారి నుండి ఒక కలర్ ఫోటో సంతకాలు తో సహా 1987 కంటే ముందు 1.7.1987 నుండి 2.12 2004 వరకు రెండు, 2004 తర్వాత మూడు సంబంధిత ఎన్నికల సంఘం వారు నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను ఏదో ఒకటి అందజేయాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా ఓటర్ జాబితా పారదర్శకంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా



(మొదటి పేజీ తరువాయి...)

సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు. రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు.తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి చూపుతున్నారని, వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని, రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని,మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు.

యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డిఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది





(మొదటి పేజీ తరువాయి...)

సమకూర్చుతామని తెలియజేశారు. అభివృద్ధికి మా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని కూడా తెలియజేశారు. సహకారబ్యాంకులు రైతులకు, గ్రామీణ ప్రజలందరికీ ఆర్థిక పరంగా అండగా నిలుస్తూ, పొదుపు, రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని, సత్తుపల్లి నియోజకవర్గంలోని, రైతులకు మరింత చేరువలో, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కల్లూరులో నూతన భవనంలో డీసీసీబీ శాఖను ప్రారంభించామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటేనే సహకార బ్యాంకులు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతుల ఆదాయం పెరిగి, వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడు బ్యాంకిం గ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వా రా మరింత మంది రైతులకు రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కల్లూరు బ్రాంచ్ ఆర్థికంగా బలమైన శాఖగా ఎదగడానికి వ్యాపారవేత్తలు, ప్రజలు తమ డిపాజిట్లను సహకార బ్యాంకులోనే ఉంచేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బ్యాంకు బలోపేతమైతే స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. కల్లూరు కు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేస్తూ, త్వరలో ఇంటిగ్రేటెడ్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు.

అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక పరిపాలనా సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. కల్లూరు మండలంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో మండల కార్యాలయాలు, కళాశాల భవనాలు, నీటి పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు, సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ అవకాశం వచ్చినా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడానికి కట్టుబ డి ఉంటానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఋణాలందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. రైతులకు ఎన్ని రకాల రుణాలు వస్తాయో అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

కార్యక్రమంలో డిసిఓ గంగాధర్, ఏసీపీ వసుంధర యాదవ్, బ్యాంక్ సిఇఓ ఎన్. వెంకట ఆదిత్య, డిజిఎం ఎం. సర్వేశ్వర రావు, ఎజిఎం బి. చందర్ రావు, మేనేజర్ ఎం. అనిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాగం నీరజ, కల్లూరు మునిసిపల్ చైర్మన్ డి. మోహన్, వైస్ చైర్మన్ ఎస్ కోటేశ్వరి, ఎంపీడీవో డి చంద్రశేఖర్, తహసీల్దార్ బ్రహ్మేశ్వర్, ఎస్సై డి హరిత, అధికారులు సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కినేని కృష్ణ, పుల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అర్జున్ రావు, షేక్ ఉస్మాన్, కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు ఉబ్బన రాంబాబు సుధారాణి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం పేరుతో మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బిజెపి

- ఆర్ఎస్ఎస్ ప్రముఖ లెక్చరర్ బోడపట్ల రవీందర్
- ద్రవ్య పెట్టుబడితో మరింత బలపడుతున్న గుత్త పెట్టుబడిదారి సంస్థలు
- ప్రముఖ లెక్చరర్ బండారు రమేష్




**నేలకొండపల్లి, జూన్ 29 ప్రజా జ్యోతి :** సనాతన ధర్మం, హిందూ ధర్మం అంటూ కేంద్రంలోని బిజెపి, అనుబంధ ఆర్ఎస్ఎస్ చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ప్రజాస్వామ్య, లౌకిక వాద శక్తులు తిప్పి కొట్టాలని ప్రముఖ లెక్చరర్ బోడపట్ల రవీందర్ అన్నారు. నేలకొండపల్లిలోని స్థానిక శ్రీకర గార్డెన్స్ లో పోతనబోయిన పెరుమాళ్ళ ప్రాంగణంలో జరుగుతున్న రెండవ రోజు సిపిఐ((ఎం పాలేరు డివిజన్ రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా రెండవ రోజు ఉదయం మతోన్మాద రాజకీయాలు– ప్రతిఘటన అనే అంశంపై ఆయన పార్టీ శ్రేణులకు తరగతి బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రాచీన మధ్యయుగపు సనాతన ధర్మాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో ఒకే దేశం, ఒకే మతం, ఒకే పార్టీ అంటూ దేశంలోని ఇతర మతస్తులపై బిజెపి దాడులకు పూనుకుంటుందన్నారు. ఏ ప్రాంతంలో కూడా సనాతన ధర్మం ఎప్పుడు వేరే మతస్తులను హింసకు గురి చేయమని చెప్పలేదని ఆయన గుర్తు చేశారు. సనాతన ధర్మాన్ని అడ్డుపెట్టుకొని కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు సృష్టిస్తూ బిజెపి ఆకృత్యాలు, హింసకు పాల్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సనాతనం పేరుతో హిందువులను సైతం తప్పుదారి పట్టిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ కుటిల రాజకీయాలపై హిందువులు తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సామ్రాజ్యవాదం–ద్రవ్య పెట్టుబడి అనే అంశంపై ప్రముఖ లెక్చరర్ బండరు రమేష్ తరగతి బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ద్రవ్య పెట్టుబడిని ఉపయోగించుకుంటూ సంపద మొత్తాన్ని గుత్తపెట్టుబడిదారి సంస్థలు కొల్లగొడుతున్నాయని ఆయన అన్నారు. సామ్రాజ్యవాద దేశాలు ప్రధానంగా అమెరికా ఇతర దేశాలపై ఆధిపత్యం చెలాయిస్తూ ప్రపంచ పోలీసులా వ్యవహరిస్తుందన్నారు. ఆయా దేశాలలో ఉన్న ఖనిజ నిక్షేపాలైన ఆయిల్ పై పెత్తనం కోసం యుద్ధాలు చేయిస్తూ అమాయకపు ప్రజలపై హింసకు పాల్పడుతుందన్నారు. శాంతి చర్చలతో సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్న అమెరికా బలవంతపు యుద్ధాలకు పాల్పడుతుందన్నారు. భారత ప్రభుత్వం కూడా యుధోన్మాదానికి సహకరించడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రధాని మోడీ అసమర్థత కారణంగా మన దేశంలో కూడా పెట్టుబడిదారి సంస్థలు సామ్రాజ్యవాదుల పెత్తనం, ఆగడాలు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని, అమెరికా చేస్తున్న హింసకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వర రావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణా తరగతులలో పార్టీ పాలేరు డివిజన్ డివిజన్ కార్యదర్శి బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నండ్రప్రసాద్, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, ఊరడి సుదర్శన్ రెడ్డి, మల్లెల సన్మంతరావు, మండల కార్యదర్శులు కె.వి.రెడ్డి, తోటకూరి రాజశేఖర్(రాజు) వడ్లమూడి నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, వేగినాటి మంగతాయారు, అంగిరేకుల నరసయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి, ఎడవెల్లి రమణారెడ్డి, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, నందిగామ కృష్ణ, పెండ్యాల సుమతి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఏటుకూరు రామారావు, మారుతి కొండలరావు, బలుసు ప్రమీల, ఎడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, బొడ్డు మధు, దేగల వెంకటేశ్వరరావు, అనాసాగరం సర్పంచ్ బొడ్డు రాంబాబు, మందడపు మురళీకృష్ణ, ఇంటూరి అశోక్, సిరికొండ ఉమామహేశ్వరి, భూక్య కృష్ణ, ప్రజానాట్యమండలి కళాకారులు గాదె వెంకటేశ్వరరావు, కాల్వ కోటేశ్వర రావు, వీరబాబు, మల్లయ్య,, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర ఈరి పార్థవ దేహానికి నివాళులర్పించిన నాయకులు



**కారేపల్లి, జూన్ 29, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న తల్లి ఈరి అనారోగ్యంతో సోమవారం మరణించడంతో ఆమె పార్దవా దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు అడ్డగోడ ఐలయ్య భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హిరలాల్, అప్పాయిగూడెం సర్పంచ్ ప్రవీణ్ కుమార్, గంగారం తండా సర్పంచ్ కిరణ్ కుమార్, అప్పయిగూడెం మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ, జర్నలిస్ట్ బోనోత్ బాలూ నాయక్, అజ్మీరా సంతోష్, హనుమ నాయక్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## రైతు సంక్షేమమే పాలకవర్గం లక్ష్యం



**నేలకొండపల్లి, జూన్ 29 ప్రజా జ్యోతి :** రైతు సంక్షేమమే ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం పాలకవర్గం లక్ష్యమని నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య పేర్కొన్నారు. మండలం లోని వివిధ సోసైటీలలో సోమవారం సహాకార వారోత్సవాలను నిర్వహించారు. రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. నేలకొండపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ రమణయ్య మాట్లాడారు...రైతులకు అనేక పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. సోసైటీల ద్వారా రుణాలు తీసుకుని ఆర్థికస్వాలంభన సాధించాలని సూచించారు. రైతులు రుణాల రికవరీ కూడ నూరు శాతం చెల్లించి సోసైటీ బలోపేతం'కు సహకరించాలని కోరారు. సోసైటీ వైస్ చైర్మన్ కనకబండి కనకరాజు, సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూములను ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తండా వాసి పుష్పావతి.



**నేలకొండపల్లి, జూన్ 29 ప్రజా జ్యోతి:** దేవాలయం భూములను ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు మంగాపురం తండా వాసి ధీరావత్ పుష్పావతి కోరారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు దేవాదాయ శాఖ అధికారులను కలిసి వినతి ప్రతాలను అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు... మంగాపురంతండా (రేగులగడ్డతండా) కు చెందిన తామంతా దేవాలయం భూములనే నివాసం ఉంటున్నామన్నారు. ఆ భూములను నిబంధనలకు లోబడి కాపాడుకుంటున్నామన్నారు. కానీ ఇటీవల కొంత రాజకీయాల కోరకు ఆ భూముల విషయంలో రాజకీయాలు చేస్తున్నారని... దీని వలన గందరగోళంగా మారిందన్నారు. కావాలనే తమ కుటుంబం పై ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో వేసిన సీసీ రోడ్డు పై గేదెలు కట్టేస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ విషయం పై ఫిర్యాదు చేశామని తమను ఆక్రమణదారులు గా కొంత మంది చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రోడ్డు ఆక్రమణ పై సమగ్ర విచారణ చేసి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. దేవాలయం భూములను కాపాడేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దుర్మార్గపు రాజకీయాలు చేసే వారు ఖబార్దర్ అని హెచ్చరించారు. తాము సేవ చేయటం తప్ప...చెడు చేయటం తెలియదన్నారు. అలాంటి వారి పై నిందలు వేయటం వలన మానసికంగా ఆందోళన కు గురి చెందామన్నారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు.

## ఎస్సై గా భాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి




**నేలకొండపల్లి, జూన్ 29 ప్రజా జ్యోతి :** స్థానిక ఎస్సె గా పి.శ్రీనివాసరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఎస్సెగా పని చేసిన సంతోష్ ఖమ్మం కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో బొడు ఎస్సెగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి ని నేలకొండపల్లి కి బదిలీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడారు... మండలం లో శాంతిభద్రతల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ను సిబ్బంది పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రాథమిక సహకార సంఘము వారోత్సవలలో పాల్గొన్న రైతులు

- జెండా ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు కూరపాటి నాని



**వేంసూరు జూన్ 29 ప్రజాజ్యోతి** వేంసూరుమండలం భరణిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సహకార వీక్ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజున సంఘ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు జండా ఆవిష్కరించడం జరిగింది మరియు సంఘ పాలక వర్గంతో సమావేశం జరిగింది సమావేశ అనంతరం సంఘ అధ్యక్షలుతో, పాలక వర్గ సభ్యులుతో మరియు రైతులతో సహకార ప్రతిజ్ఞ చెయ్యించుట జరిగింది ఈకార్యక్రమంలో డైరెక్టర్లు మరియు రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ పధకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలి



**నేలకొండపల్లి, జూన్ 29 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని కోనాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో సోమవారం గ్రామ కమిటి సమావేశం ను సీనియర్ నాయకులు మేకల ఆర్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందుతున్నాయన్నారు. పేదోడి సొంతింటి కల ను నేరవేర్చిన ఘనత మంత్రి శ్రీనివాస రెడ్డి కి దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయన్నారు. గత పదేళ్లలో ఒక్క ఇంటి నిర్మాణం కూడ జరగలేదన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి విడత 24 ఇళ్ల ను మంజూరు చేసిన మంత్రి శ్రీనివాసరెడ్డి కి రుణపడి ఉంటామన్నారు. ఇంకా వరసగా నాలుగు విడతలు గా ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తారని పేర్కొన్నారు. దీంతో గ్రామంలో గుడిసె లేని గ్రామంగా కాంగ్రెస్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్, వడ్లమూడి నర్సయ్య, మేకల ఆర్జున్, కొమ్మినేని విజయ్ ్బబు, ఆనం వెంకటరెడ్డి, బోయిన కొండలు, తోట సురేష్, కుమ్మరి నాగమణి, చెరుకుపల్లి ఉపేందర్, కొత్తపల్లి ఆనంద్, వుల్లోజి వీరబాబు, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఏసు, కొత్తపల్లి నవీన్, కస్తాల నాగరాజు, గద్దల దాసు, ఇబ్రిహం, వుల్లోజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేటి రైతు ఆశీర్వాద బహిరంగ సభ రద్దు కాబడినది

- తోటకూరి రాంబాబు.



**కారేపల్లి, జూన్ 29, ప్రజా జ్యోతి:** నేడు మంగళవారం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం, మత్కేపల్లి – జగన్నాధపురం X రోడ్ వద్ద జరుగు రైతు ఆశీర్వాద సభ రద్దు కాబడినదని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిరంతర వర్షాల కారణంగా రద్దు చేయబడినది.రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పంపిణీ సదస్సును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం మేరకు హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదికలో 30-06-2026 (మంగళవారం) సాయంత్రం 4:00 గంటలకు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల రైతులు తమ తమ రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. మధిర నియోజకవర్గంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తారనీ ఆయన పేర్కొన్నారు.

## మత్కేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**చింతకాని జూన్ 29 ప్రజాజ్యోతి :**మత్కేపల్లి గ్రామంలో రొడ్డ రాజు–నాగమణి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మ న్ అంబటి వెంకటేశ్వరరావు ,గ్రామ సర్పంచి కంచం ద్రౌపది తో కలిసి ప్రారంభించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి రొడ్డ రాజు–నాగమణి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, నాగులవంచ మాజీ సర్పంచ్ వీరభద్రం,సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు,కాంగ్రెస్ నాయకులు బోలకొండ రామారావు,నర్సింశెట్టి చలమయ్య,సంకెళ్ల పాపారావు, బండి నారాయణ,అలాగే కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇ.వి వాహనాలను వినియోగించండి... పర్యావరణాన్ని కాపాడండి

- ఆర్యవైశ్య సంఘం నాయకులు వందనపు సత్యనారాయణ



**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి ):**ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించి, పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ నాయకులు వందనపు సత్యనారాయణ పోలిశెట్టి శివకుమార్ పిలుపునిచ్చారు. దురిసేటి శ్రీనివాసరావు, అనురాధ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇవి వాహనాల షోరూమ్ ను ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ వాతావరణ పొల్యూషన్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాలుష్యాన్ని తగ్గించాలంటే ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించడం ద్వారా తగ్గించే అవకాశం ఉందన్నారు. దురిసేటి శ్రీనివాసరావు, మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి బైక్ మెకానిక్ గా పనిచేసిన అనుభవం ఉన్నదని, మారుతున్న కాలానికి అనుగుణంగా తన వంతు కర్తవ్యం గా కొంతమేరకైనా పొల్యూషన్ తగ్గించాలని, ఇవి బైక్ షోరూంను ప్రారంభించామని అన్నారు. ప్రజలందరి సహకారంతో కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు. తలశిల వెంకట సుబ్రహ్మణ్యం, హరి సాయి, శ్రీ పూజిత ,రాము, చెన్నారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

- గోవిందపురం గ్రామ సర్పంచ్ మందా కరుణ
- విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్, ఉప సర్పంచ్
- అర్హులైన పేదలకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి
- గోవిందపురం గ్రామ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య
- ఎంపీడీవో రురావత్ రమాదేవికి వినతి పత్రం అందజేసిన నాయకులు





**బోనకల్, జూన్ 29 (ప్రజా జ్యోతి ):**మా గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో రురావత్ రమాదేవి, విద్యుత్ శాఖ ఏఈ తోకల మనోహర్ కు గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవిందపురం ఎల్ గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న బావికి మోటారు ఉన్నది కానీ ఎక్కడో దూరంలో ఉన్న ట్రాన్స్ఫార్మ్ కి కలెక్షన్ ఇవ్వటం వల్ల ఆ ట్రాన్స్ఫారం కి వోల్టేజ్ సరిపోక మంచినీటి సమస్యల తో బీసీ కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బీసీ కాలనీలోనే 25 కిలో వాట్స్ తో కొత్తగా ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేయాలని, ఇలా ఏర్పాటు చేస్తే బీసీ కాలనీ ప్రజలకు నిరంతరాయంగా మంచినీళ్లను సరఫరా చేయవచ్చని గోవిందపురం ఎల్ సర్పంచ్ మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగులు చంద్రయ్య సిపిఎం నాయకత్వం విద్యుత్ శాఖ ఏఈని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ టి మనోహర్ మాట్లాడుతూ.. వెంటనే గ్రామానికి వచ్చి పరిశీలన చేసి ఏర్పాటు చేద్దామని ఏ ఈ హామీ ఇచ్చారు. అదేవిధంగా గోవిందాపురం ఎల్ లక్ష్మీపురం గ్రామాల మధ్యలో ఉన్న శివాలయం ప్రక్కన ఉన్న వాగు వద్ద కరెంటు స్తంభాలు ఈ మధ్యకాలంలో కురిసిన అకాల వర్షాల వల్ల కరెంటు స్తంభాలు కిందకు పడిపోయిన వాటిని నిలబెట్టారు కానీ, కరెంటు సరఫరా మాత్రం ఇంతవరకు ఇవ్వలేదన్నారు. దీనివల్ల గ్రామంలో ప్రజలకు వాటర్ ట్యాంకు ద్వారా నీళ్లు ఇవ్వక సుమారు వారం రోజులు అవుతుందన్నారు. వెంటనే స్తంభాలకు లైన్లో సప్లై ఇచ్చినట్లయితే ప్రజలకి నిరంతరాయంగా నీళ్లు సరఫరా చేయవచ్చు అని ఏఈ కి వినతి పత్రం ద్వారా తెలియజేశారు. అలాగే గ్రామంలో కరెంటు స్తంభాలు సుమారు 40 అవసరం ఉన్నాయని, ఈ సమస్యపై ఏడి దృష్టికి చాలాసార్లు తీసుకొచ్చామన్నారు. నేటి వరకు కూడా స్తంభాలు గ్రామంలోకి రాలేదన్నారు. ఎప్పుడు అడిగినా చూద్దాం అని అంటున్నారనీ తెలియజేశారు. వెంటనే గ్రామంలో స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ ఉప సర్పంచ్ ఏఈ ని కోరారు. అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.. సర్పంచ్ మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య గ్రామంలో అర్హత కలిగిన పేదలకు రాజకీయాలకు అతీతంగా బహిరంగంగా గ్రామ సభలో చర్చించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని స్థానిక ఎండిఓ కి వినత పత్రం అందించారు. అనంతరం సర్పంచ్ మంద కరుణ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య మాట్లాడుతూ.. గ్రామంలో మొదటి విడత అర్హత కలిగిన వారికి నిరుపేదలకు ఇవ్వకుండా పొలాలు ట్రాక్టర్లు కలిగి ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని ఎండిఓ కు వారు తెలియజేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అర్హత కలిగిన నిరుపేదల కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఈసారి ఇందిరమ్మ ఇల్లు రాకపోతే భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే గ్రామంలో అకాల వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదనీ, వెంటనే గ్రామంలో పారిశుధ్యం మంచి నీరు లైట్లు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో ప్రకటించి న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఏ డునూతల లక్ష్మణరావు, తమ్మారపు లక్ష్మణరావు , కళ్యాణపు కిరణ్ , మాజీ ఎంపీటీసీ జొల్లగడ్డ సునీత,వార్డు మెంబర్లు ముత్తారపు రవి ,ఎస్కే సైదా, కారంగుల శ్రీకాంత్ , గొల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1న గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యుల ఎంపికకు వాక్-ఇన్- ఇంటర్వ్యూ

- డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్
- పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కొరకు ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రి, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు అత్యవసర ప్రాతిపదికన జూలై 1న ఉదయం 11 గంటలకు వాక్–ఇన్– ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ వైద్యులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మధిర ఏరియా ఆసుపత్రికి ఒకరు, కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఒకరు చొప్పున మొత్తం ఇద్దరు గైనకాలజీ (ఓబిజి ) స్పెషలిస్టులను ఎంపిక చేయనున్నట్లు అన్నారు. ఎంపికైన ప్రతి వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబీ, జి వై ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట ్ సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని,ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు.వాక్–ఇన్–ఇంటర్వ్యూ జూలై 1, 2026 తేదీన ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ F–2లోని సూపరింటెండెం ట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధ్రువపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్–ఇన్–ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు.పూర్తి వివరాలు,దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు https://khammam.telangana.gov.in ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కల్వర్టు బ్రిడ్జిను పనులను ప్రారంభించిన సర్పంచ్ నారగని రాంబాయి



**చింతకాని జూన్ 29ప్రజాజ్యోతి :**ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం 7వ వార్డులో నూతన కల్వర్టు బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొచ్చిన సర్పంచ్ నారగాని రాంబయి గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి–శ్రీనివాసరావు మరో ముందడుగు వేశారు. గ్రామంలోని 7వ వార్డులో కొంతకాలంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కల్వర్టు బ్రిడ్జి సమస్యను గుర్తించి, వెంటనే స్పందించి నూతన కల్వర్టు బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టించారు వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలతో బ్రిడ్జిని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా రాకపోకలు సాగించే అవకాశం కలిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన బాధ్యత అని, గ్రామంలో అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు సర్పంచ్ నారగాని రాంబాయి తీసుకున్న చొరవను అభినందిస్తూ,ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం హర్షణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో... నాగులవంచ శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండరామస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మాజీ దేవలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, ఏడో వార్డు సభ్యులు అనగాని జానకి – శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు ఏసు గోపయ్య,యేసు లక్ష్మయ్య, కందిమల్ల కాశయ్య, పడిశాల దినేష్, నరేష్, చల్లా నాగరాజు, తురక రమేష్,వేంకటేష్,గుడ్డేటి నాగేశ్వరావు వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దోపిడీతో తెలంగాణ విధ్వంసం

- లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బీఆర్ఎస్
- మాధవ సేవ - మానవ సేవే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రాన్ని మేము నెంబర్ వన్ గా నిలబెడతాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పాలకులు ఆర్థిక, సామాజిక దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పాలను తమ కుటుంబం కోసం తమ నలుగురి కోసం అన్నట్లుగా పదేళ్లు చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సంపదను నలుగురు కుటుంబ సభ్యులు దోచుకొని ఆ డబ్బుతో నాలుగు చానళ్లు పత్రికలు సోషల్ మీడియా ద్వారా అబద్దాలు పోగేసి ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి సతీసమేతంగా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ట మహా కుంభాభిషేక ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు, అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాధవ సేవ మానవ సేవ అనే మన సంస్కృతి విలువలతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలు తీర్చడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిలబెట్టగలమని భారత రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఇదే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ఉప ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆనాటి ప్రభుత్వంలో ఒకరిద్దరు వ్యక్తులు రాష్ట్ర వనరులన్నింటినీ కొల్లగొట్టి, దోపిడీ చేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి, కేవలం నలుగురి సంక్షేమం, అభివృద్ధి కోసమే ఆనాడు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని విమర్శించారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే.. ఆ నిధులన్నింటినీ కరిగించి మరో 8 లక్షల కోట్ల రూపాయల అప్పులను మిగిల్చారని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నిరుపేదల, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నాలుగు పాయింట్ ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం 22,500 కోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్కెట్‌లో కిలో రూ. 50–55 ధర ఉన్నప్పటికీ, పేద కుటుంబాల్లో ఏ ఒక్కరూ కూడా నాణ్యమైన ఆహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి వ్యక్తికి 6 కేజీల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామాల్లో గ్రామాల్లో 90% కుటుంబాల కరెంట్ బిల్లు ప్రభుత్వమే ప్రతి నెల బిల్లులు చెల్లిస్తోందన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల పంప్ సెట్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని అన్నారు. దీనికోసం సంవత్సరానికి రూ. 14,000 కోట్లను ప్రభుత్వం డిస్కమ్‌లకు చెల్లిస్తోందన్నారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు తీసుకునే టికెట్లకు సంబంధించిన నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ఇప్పటివరకు దాదాపు 10,600 కోట్ల రూపాయలను ఈ పథకం కింద ఆర్టీసీకి ఆర్థిక శాఖ చెల్లించడం జరిగిందన్నారు.మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 20,000 కోట్ల రుణాలు అందిస్తూ, 5 సంవత్సరాలలో లక్ష కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గతంలో ఉన్న రూ. 5 లక్షల సీలింగ్‌ను రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఆరోగ్యశ్రీ అస్తవ్యస్తంగా మారి పేదలు ఆస్తులు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని, దానిని మారుస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. డైట్ చార్జీలను 40%, కాస్మోటిక్ చార్జీలను 200% పెంచడం జరిగిందని తెలిపారు. అత్యంత మానవీయ కోణంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది విద్యార్థులకు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని 7 లక్షల మంది విద్యార్థులకు, మొత్తంగా 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయపు ఉచిత అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. వారంలో ఆరు రోజులు అల్పాహారంతో పాటు ఒకరోజు పాలు, ఒక రోజు రాగిజావ అందిస్తున్నామని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి సంస్కృతి పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం ₹2,216 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి, అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క–సారలమ్మ లాంటి దేవాలయాలను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ, ప్రజల మనోభావాలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క గ్రూప్–1 పరీక్ష కూడా నిర్వహించకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని భట్టి విక్రమార్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసిందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడమే కాకుండా, దాదాపు 76,000 మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమాంతరంగా పరుగులు పెట్టిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 90,000 కోట్ల రూపాయలతో రహదారుల పనులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నిన్ననే నల్గొండలో రూ. 13,000 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు దీటుగా ప్రపంచంతో పోటీపడేలా ఒక "ఫ్యూచర్ సిటీ" ని నిర్మిస్తున్నామన్నారు. మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్ల కనెక్టివిటీతో పాటు అనేక పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (సర్వీస్ సెక్టార్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (పరిశ్రమలు), రూరల్ రీజియన్ ఎకానమీ (వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు)గా విభజించి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరినీ స్వేచ్ఛగా బతకనివ్వలేదని, ప్రతి ఒక్కరి టెలిఫోన్లను ట్యాప్ చేశారని భట్టి విక్రమార్క ఆరోపించారు. భార్యాభర్తలు మాట్లాడుకున్నా, అధికారులు, రాజకీయ నాయకులు, వ్యాపారస్థులు, సినిమా ఇండస్ట్రీ వారు ఎవరు మాట్లాడుకున్నా ట్యాప్ చేసి వినే రాక్షస కోణాన్ని గత ప్రభుత్వం ప్రదర్శించిందని అన్నారు. అబద్ధాలతో ఆర్భాట ప్రచారం చేసుకుందని దుయ్యబట్టారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డిసిసి వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం యువకుడి దుర్మరణం

**కల్లూరు, జూన్ 29 : ప్రజా జ్యోతి** కల్లూరు నుండి చెన్నూరు వైపు వెళుతున్న క్రమంలో ఆదివారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో రావికంపాడు గవర్నమెంట్ హై స్కూల్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రావికంపాడు గ్రామానికి చెందిన కోలా సాయి (19) పల్సర్ బైక్ పై వెళుతుండగా, ఎదురుగా వస్తున్న ఐచర్ ట్రాక్టర్ డ్రైవర్ ఇటువంటి సిగ్నల్ ఇవ్వకుండా హఠాత్తుగా మలుపు తీసుకున్నాడు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ట్రాక్టర్ బైకును ఢీకొనడంతో సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి కోలా వెంకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ అరిగెల బసవయ్య పై నిర్లక్ష్యంగా వాహనం నడిపి మరణానికి కారణమైనందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్కూల్ పిల్లలకు బాగ్స్ పంపిణి

- సూరటి వెంకటయ్య జ్ఞాపకార్థం పంపిణి చేసిన కుటుంబసభ్యులు



**వేంసూరు జూన్ 29 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం భరణిపాడుగ్రామంలో సూరటి వెంకటయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అందరూ కలిసి భరణిపాడు స్కూల్ పిల్లలుకి బ్యాగ్స్ పంపిణి చేయటం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి స్కూల్ ఎచ్ ఎం రాములు మరియు సుజ్ఞాన్ రాజు హాజరు అవ్వడం జరిగింది అలాగే ఈకార్యక్రమంలో బి ఆర్ యస్ నాయకులు పాల్గొన్నారు ఇలాంటి మంచి కార్యక్రమానికి తమ వంతు సహాయం చేసిన సురటి వెంకటయ్య గారి కుటుంబానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## 40 వ డివిజన్‌లో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు

- కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని 40వ డివిజన్‌లో సోమవారం ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అబ్బాస్ బేగ్ మాట్లాడుతూ, సమాజంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాల విశిష్టతను,వాటి ద్వారా ప్రజలకు చేకూరే ప్రయోజనాలను విపులంగా వివరించారు. డివిజన్ ప్రజలందరూ ఈ పథకాలు,కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మైనార్టీల సంక్షేమానికి, డివిజన్ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో డివిజన్ నాయకులు మహమ్మద్ అబ్దుల్లా, కుక్కల రామకృష్ణ, యాకూబ్ పాషా, షేక్ ఏసోబు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత సంఘ మండల అధ్యక్షునిగా పర్వతం వేణుగోపాలరావు



**ఎరుపాలెం ప్రజా జ్యోతి.** మండల చేనేత సంఘ అధ్యక్షునిగా సఖినవీడుకు చెందిన పర్వతం వేణుగోపాలరావు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ వైస్ చైర్మన్ గా ఆదయ్య, సెక్రటరీగా రావిలాల శ్రీను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.నూతన కమిటీ చేనేత కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, చేనేత రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామ కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ల సంఘం ఎరుపాలెం మండల అధ్యక్షుడు యరమల విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, నాలుగో వార్డు సభ్యుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కుప్పాల లక్ష్మి తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ముత్తారంలో ఇందిరమ్మ గృహప్రవేశం

- ప్రారంభం చేసిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క



**ముదిగొండ జూన్ 29(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం ముత్తారంలో నారపొంగు రమేష్ కి చెందిన ఇందిరమ్మ ఇంటి వద్ద కొబ్బరికాయ కొట్టి గృహ ప్రవేశం చేసి, సర్పంచ్ లంజపల్లి మమత ఇంటి వద్ద ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య, మల్లెల అజయ్, సర్పంచ్ లంజపల్లి మమత, గ్రామ శాఖ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం సర్పంచ్ ఇంటికి డిప్యూటీ సీఎం

- సర్పంచ్ మమతను ఆప్యాయంగా పలకరించిన డిప్యూటీ సీఎం
- పార్టీ శ్రేణులకు తేనేటి విందు ఇచ్చిన సర్పంచ్



**ముదిగొండ జూన్ 29(ప్రజా జ్యోతి )**పదవులు పెరిగినా బాధ్యతలు ఎక్కువైనా ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ప్రజలు ఎప్పటికీ మరవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరోసారి నిరూపించారు.ముదిగొండ మండలం ముత్తారం గ్రామ సర్పంచ్ మమత నివాసానికి వెళ్లిన డిప్యూటీ సీఎం అక్కడ ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా, ఇంటి సభ్యుడిలా కలిసిపోయారు. అక్కడి స్థానిక మహిళలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారితో కలిసి టీ తాగారు.ఒక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా... సామాన్య మహిళల చెంతన కూర్చొని, వారి సాధక బాధకాలను వినే ఇలాంటి నాయకుడు దొరకడం మన తెలంగాణ ప్రజల అదృష్టం. అధికారమంటే గద్దెపై కూర్చోవడం కాదు, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమేనని చాటిచెబుతున్న నిజమైన ప్రజా నాయకుడు భట్టి విక్రమార్క. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి
- మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ



**ముదిగొండ జూన్ 29 (ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామ స్మశాన వాటికకు సీసీ రోడ్డు మరియు న్యూ లక్ష్మీపురం గ్రామ అభివృద్ధికి సహకరించి నిధులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (శ్రీనన్న) ని కోరిన ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ రఫీ

# న్యూ లక్ష్మీపురంలో సర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ముదిగొండ జూన్ 29(ప్రజా జ్యోతి )** న్యూ లక్ష్మీపురం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఉమ్మడి స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ ఆ గ్రామాన్ని సందర్శించి సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడుతూ ఎనిమిరేటర్స్ ఫారాలు సక్రమంగా అందించారా లేదా!? అడిగి తెలుసుకున్నారు అదే సందర్భంగా మ్యాపింగు కార్యక్రమాన్ని ఆరా తీశారు కార్యదర్శి తో పాటు ఉన్న బీఆర్ఎస్ బిఎల్ఎ నజీర్ తో మాట్లాడుతూ బిఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఓట్లను ఏ ఒక్కటి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అనంతరం వల్లాపురం గ్రామములో బీఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు ఎన్నేడి నరసింహారావు అన్నపూర్ణమ్మ కుమార్తె కుమారుడు పంచ కట్టు ఓనిల వేడుక కార్యక్రమంలో తాత మధుసూదన్ తో పాటు మాజీ సీనియర్ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆమడల జక్కర్ ఇంటిని సందర్శించారు ఇటీవల వారి కుమారుడు చిన్న ప్రమాదానికి గురి కాక వారిని పరామర్శించారు. గ్రామంలో కోటేశ్వరావు శ్రీదేవి వారి ఆహ్వానం మేరకు ఇంటికి కూడా వెళ్లారు. ఈ కార్యక్రమం లో పార్టీ మాజీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాజీ కార్యదర్శి గడ్డం వెంకట్ మాజీ ఎంపీపీ సామినేని సీనియర్ నాయకులు బం కా మల్లయ్య నాయకులు తోట ధర్మారావు బత్తుల వెంకట్రావు బండ్ల వాసు నాన్న బాల కిరణ్ కాసిం సాహెబ్ ఆనందరావు అప్పిరెడ్డి నల్లమోతు నరసింహమూర్తి పలువురు వార్డు సభ్యులు తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు రాజకీయ సంకెళ్లు

- దొంగ పోలీస్ ఆటగా మార్చిన సామినేని రామారావు హత్య
- హంతకులను అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టాలి
- సిపి(ఐ)ఎం బహిరంగ సభను జయప్రదం చేయండి
- దివ్వెల వీరయ్య-మద్దాల ప్రభాకర్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం కేంద్రంలో కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనం నందు 2026జూలై 01పాతర్లపాడు లో జరిగే కామ్రేడ్ సామినేని రామారావు విగ్రహావిష్కరణ,బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కామ్రేడ్ సామినేని రామారావు ను 2025 అక్టోబర్ 31 ఉదయం 6 గంటలకు ఇంట్లో ప్రవేశించే అత్యంత కిరాతకంగా దారుణంగా అమానుషంగా హత్య చేశారన్నారు. ఈ హత్య ఉమ్మడి జిల్లాలోనే కాదు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంచలన వార్తయ్యింది.ఈ హత్య ఎవరు చేశారన్నది బహిరంగ రహస్యమే.ఈ హత్య తర్వాత ప్రజలు ప్రజాస్వామిక వాదులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి గ్రామాలు మండలాలు జిల్లాలలో రాజకీయాలకు అతీతంగా సంతాప సభలతో ఈ కిరాతక హత్యను తీవ్రంగా ఖండించారు. హత్య చేసిన నేరస్తులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు శాంతియుత నిరసన చేస్తేసిపిఎం నాయకుల మీద కేసులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు యంత్రాంగం వారి నిరంకుశ తత్వాన్ని మరొకసారి నిరూపించుకున్నారు.శాస్త్ర సాంకేతిక డిజిటల్ యుగంలో కరుడు గట్టిన నేరగాళ్లు సైతం 24 గంటల్లో దొరుకుతుంటే పాలి గ్రాఫ్ టేస్ట్ లు,కిరాయి రాతలతో డ్రామా ప్లే చేశారే తప్ప సామినేని రామారావు ను హత్య చేసిన దుండగులను 8 నెలలవుతున్నా పోలీస్ అధికారుల చేతికి ముందుగానే రాజకీయాధికార సంకెళ్ళ వల్ల ఈ హత్యను దొంగ పోలీస్ ఆటగా మార్చరన్నారు. హంతకులను అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టే వరకు ఎన్ని నిర్బంధాలు విధించిన రాజీ లేని పోరాటం సాగిస్తామని దీనిలో భాగంగానే బహిరంగ సభ విగ్రహావిష్కరణ జరుగుతుందని ఈ బహిరంగ సభకు మాజీ ఎంపీ,సిపిఎం జాతీయ నాయకురాలు కామ్రేడ్ బృందాకరత్, మాజీ ఎంపీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నారని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులకు గమాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, సత్యనారాయణ నక్క పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు నగదు పురస్కారాలు





**మధిర ప్రజా జ్యోతి** స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో సోమవారం క్లబ్ అధ్యక్షులు చావా రామకృష్ణ అధ్యక్షతన 2025-26 విద్యా సంవత్సరంలో మధిర, ఎర్రుపాలెం మండలాల ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలలో చదివి మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు మరియు ట్రిపుల్ ఐటీ బాసర లో సీట్లు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడం, ఆర్థిక చేయూతనందించటం లో మన క్లబ్ సభ్యులు ముందున్నారని క్లబ్ ఎన్నో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తోందని భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన మర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు కుమారి నరేడ్ల లక్ష్మి తిరుష, వడ్డెరపు ఉమాదేవిలతో పాటు త్రిబుల్ ఐటీ బాసర లో సీటు సాధించిన కుమారి పోలారెడ్డి జీవిత రెడ్డి ని నగదు బహుమతులు 10,000/-, 5000/-, 3000/- రూపాయలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మర్లపాడు ప్రధానోపాధ్యాయులు భీమరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోని ప్రతిభగల విద్యార్థులను అభినందించడం, నగదు బహుమతులతో సత్కరించడం వారికి ఎంతో స్ఫూర్తినిస్తుందని, ఇంత గొప్ప ఆలోచన చేసిన మధిర రిక్రియేషన్ క్లబ్ వారి సేవలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కోటారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు నరెడ్ల స్వాతి రామకృష్ణారెడ్డి వడ్డెరపు యశోద లు పాల్గొన్నారు.